పేదల సొంతింటి కల సాకారంచేసిన వైసీపీ ప్రభుత్వం : ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే శంబంగి

జగనన్న కాలనీలో 361 గృహప్రవేశాలను ప్రారంభం

విశాలాంధ్ర-బొబ్బిలి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదల సొంతింటి కల సాకారమయ్యిందని, జిల్లా వ్యాప్తంగా 41,499 ఇళ్ల నిర్మాణం పూర్తికాగా, బొబ్బిలి లో జగనన్న కాలనీలో 361 ఇళ్లలో గురువారం సామూహిక గృహప్రవేశ కార్యక్రమం ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు అధ్యక్షతన వహించారు . కాకినాడ జిల్లా సామర్లకోటలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ముఖ్య మంత్రి సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించిన అనంతరం, ఇక్కడ ఐటిఐ కాలనీవద్ద నిర్మించిన జగనన్న కాలనీలో జిల్లా స్థాయి గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా పేదలందరికీ ఇళ్లు పథకం క్రింద జిల్లా వ్యాప్తంగా సుమారు 80వేల ఇళ్లు, ఇళ్ల స్థలాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటిలో సుమారు 41,499 ఇళ్ల నిర్మాణం ఇప్పటివరకు పూర్తయ్యిందని తెలిపారు. మరో ఏడాదిలోగా మిగిలిన ఇళ్లను పూర్తి చేయడానికి కృషి చేయాలని కోరారు. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడమే కాకుండా, అక్కడ నివాసం ఉండటానికి అనువుగా కాలనీల్లో త్రాగునీరు, విద్యుత్, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతోందని చెప్పారు. కాలనీల్లో ఉచితంగా విద్యుత్ కనక్షన్లను అందిస్తున్నామన్నారు. కనీసం 25 ఇళ్లు మంజూరైన జగనన్న కాలనీల్లో ఆర్చ్‌లను నిర్మిస్తున్నామని చెప్పారు. ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఇళ్ల పట్టాలను ఇవ్వడంతోపాటు ఇళ్లను నిర్మించి మహిళలను లక్షలాది రూపాయల విలువైన ఆస్తికి హక్కుదారులను చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికే దక్కిందని అన్నారు. ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చిన రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ నెల 14న కేంద్ర మంత్రి నారాయణ స్వామి చేతులమీదుగా, ఇప్పటికే ఎంపిక చేసిన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జిల్లా కేంద్రంలో జరుగుతుందని ఈ సందర్భంగా ఎంపి తెలిపారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బొబ్బిలి శాసన సభ్యులు శంబంగి వెంకట చినప్పలనాయుడు మాట్లాడుతూ ఇదొక చారిత్రాత్మక కార్యక్రమని పేర్కొన్నారు. జిల్లాలో 78,127 ఇళ్లు మంజూరు చేయగా, బొబ్బిలి నియోజకవర్గంలో 10,964 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 4,165 ఇళ్లు లేఅవుట్లలో, 6,799 ఇళ్లు సొంత స్థలాల్లో మంజూరు చేసినట్లు తెలిపారు. మంజూరైన వాటిలో ఇప్పటివరకు 6,415 ఇళు పూర్తి అయ్యాయని, వీటిలో 1,160 లేఅవుట్లలో, 5255 ఇళ్లు సొంత స్థలాల్లో నిర్మాణం పూర్తి చేసినట్లు వివరించారు. బొబ్బిలి ఐటిఐ కాలనీవద్దనున్న జగనన్న కాలనీలో 394 ఇళ్లు మంజూరు కాగా, వీటిలో 361 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి, సామూహిక గృహప్రవేశాలకు సిద్దం చేశామని తెలిపారు. తన నియోజకవర్గంలో ఈ నాలుగు న్నరేళ్లకాలంలో చేసిన అభివృద్దిని వివ రించారు.

బొబ్బిలి పట్టణానికి రూ.93.62 కోట్లతో త్రాగునీటి పథకాన్ని నిర్మించడం జరుగు తుంద న్నారు. మహిళలకు అన్నిటా పెద్దపీట వేస్తూ, 50 శాతం కంటే అధికంగా పదవులు కేటాయించిన ఘనత ముఖ్య మంత్రికే దక్కుతుందని కొనియాడారు.. రాజాం ఎంఎల్ఏ కంబాల జోగులు మాట్లాడుతూ, భారతదేశ చరిత్రలో ఇంత పెద్దఎత్తున గృహనిర్మాణ కార్యక్రమం మునుపెన్నడూ జరగలేదని చెప్పారు. వైఎస్ఆర్ హయాంలో పెద్దఎత్తున ఇళ్ల నిర్మాణం జరిగిందని, ఆయన తనయుడు జగన్ మోహనరెడ్డి హయాంలో అంతకంటే రెట్టింపు సంఖ్యలో ఇళ్ల నిర్మాణం, సంక్షేమ పథకాలు అమలు జరుగుతోందని అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం ముఖ్యమంత్రి ప్రాధాన్యతాంశాలుగా పేర్కొన్నారు. జగన్ మోహనరెడ్డి హయాంలో సంక్షేమ పథకాల కారణంగా రాష్ట్రంలో ఆకలిచావులు, రైతుల ఆత్మహత్యలు లేవని, శాంతిభద్రతలు చక్కగా ఉండి, ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఎస్.వెంకట మురళీ కష్ణారావు, వైస్‌ఛైర్మన్లు జి.రమాదేవి, మురళీకృష్ణ, జెడ్‌పిటిసిలు శాంతకుమారి, పి.రాంబాబు, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, హౌసింగ్ పిడి శ్రీనివా సరావు, జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్, ఆర్‌డిఓ శేషశైలజ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు, గృహనిర్మాణశాఖ డిఇలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ క్రిడిట్ కార్డులతో తక్కువ వడ్డీలకు బ్యాంకు రుణాలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: కిసాన్ క్రిడిట్ కార్డు ఉన్న రైతులు, డ్వాక్రా సభ్యులకు బ్యాంకులో తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వనున్నట్లు నాబార్డు డిడిఎం నాగార్జున చెప్పారు. సతివాడ ఏపీజీవీబీ ఆధ్వర్యంలో రైతులు, డ్వాక్రా సభ్యులకు గురువారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఉన్న అప్పులేని రైతులు రుణాలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కళా బృందం మ్యాజిక్ షో ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సతివాడ ఏపీజీవీబీ మేనేజర్ కె షన్ముఖరావు, విజయనగరం రీజనల్ అధికారులు కె ప్రసాద్, సునీల్ వర్మ, సర్పంచి రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసి సభ్యులు రెడ్డి సత్యనారాయణ, ఎపిఎం సత్యనారాయణ, సతివాడ పిఎసిఎస్ సిఇఓ సన్యాసప్పడు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-గరివిడి : మండలంలో పి. కె. పాలవలస గ్రామం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్దులకు స్పోర్ట్స్ మెటీరియల్ ను ఆ గ్రామానికి చెందిన మండల పరిషత్ అధ్యక్షులు మీసాల విజయలక్ష్మి మాజీ ఏఎంసీ ఛైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, స్థానిక సర్పంచ్ మీసాల ప్రసాదరావు చేతులమీదుగా హెచ్ఎం పి. లక్ష్మణ రావు కి అందజేయడం జరిగింది.

కేంద్ర మంత్రి నారాయణస్వామి జిల్లా పర్యటన

విశాలాంధ్ర-విజయనగరం: కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత (సోషల్ జస్టిస్ అండ్ ఎంపోర్మెంట్) శాఖ సహాయ మంత్రి ఎ. నారాయణస్వామి ఈ నెల 14న జిల్లాకు రానున్నారు. 14న ఉదయం 10 గంటలకు విజయ నగరం చేరుకొని కొత్తవలస మండలం మంగళపాలెం గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ 25వ వార్షికోత్సవం లో పాల్గొంటారు. 11 గంటలకు రాజీవ్ క్రీడా ప్రాంగణంలో అదిప్ పథకం క్రింద దివ్యంగులకు ఉపకరణాలను పంపిణీ చేస్తారు. 3 గంటలకు విజయనగరం నుండి బయలుదేరి విశాఖపట్నం చేరు కుంటారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించడానికి జిల్లా అధికారులకు విధులను కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఉత్తర్వులను జారీ చేశారు.

నేడు మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాకు రాక

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శుక్రవారం జిల్లాకు వస్తున్నారు. మంత్రి ఆ రోజు మధ్యాహ్నం 2-00 గంటలకు మధురవాడలో బయలుదేరి విజయనగరంలో తన నివాసానికి చేరుకుంటారు. జిల్లాలో ఏర్పాటయ్యే కార్యక్రమాల్లో పాల్గొంటారు.

బాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర-భోగాపురం: తెలుగు దేశం అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ గూడెపువలస పంచాయతీ గల ఎయిర్పోర్ట్ నిర్వాసితుల రెల్లిపేట కాలనీలో టిడిపి మండల అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును 73 సంవత్సరాల వయసులో అక్రమంగా అరెస్టు చేసి, జైల్లో ఉంచడం చాలా దుర్మార్గం అని అన్నారు. ఈ దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి దల్లిపేట యువజన నాయకులు కిలుము రామారావు, గూడెపువలస బూత్ ఇంచార్జ్ కొయ్య రాంచంద్రా రెడ్డి,బొల్లెంకుల రామస్వామి,ఎర్రంశెట్టి అప్పలరాజు, కోరాడ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు పెరుమాలి విద్యార్థిని...

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో పెరుమాలి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని ఉమ్మడి విజయనగరం జిల్లా పార్వతీపురం మన్యం లో జరిగిన జిల్లా స్థాయి పోటీలో వై. నందిని అండర్ 17 యోగాలో సత్తా చాటింది.బుద్ధా యోగ ఫౌండేషన్ కు చెందిన గేదెల జ్యోతి, జాన్సీరాణి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థి, శిక్షణ పొందారని యోగలో క్రమ శిక్షణ, విద్యార్థుల పట్ల వారు చేసే కృషి యానాలేనిదని హెమ్. శ్రీదేవి తెలిపారు. త్వరలో పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసం లో జరగబోయే రాష్ట్ర స్థాయి యోగాపోటీలకు వై.నందిని పాల్గొం టుందని అన్నారు. ఈ సందర్భంగా నందిని,పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

అధ్యాపకురాలు సంధ్యారాణికి 'బెస్ట్ ఇనిషియేటర్ అవార్డు'

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఉన్నత్ భారత్ అభియాన్ (యుబీఏ) రీజినల్ కోఆర్డినేటింగ్ ఇన్స్టిట్యూట్ - ఆంధ్రా యూనివర్సిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అవార్డులను ప్రధానం చేసింది. దీనిలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శృంగవరపుకోట పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు మరియు కళాశాల యూబీఏ కో-ఆర్డినేటరుగా విధులు నిర్వహిస్తున్న కుమారి బి.సంధ్యారాణికి" బెస్ట్ ఇనిషియేటర్ అవార్డు", ప్రసంసాపత్రాలను ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అందజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళశాలలో మరియు దత్తత గ్రామాల్లో శాస్త్రియంగా, నైపుణ్యంగా ఎక్కువకాలం పాటు చేసిన సర్వేలు, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు గాను ఈ అవార్డును అందజేశారని ప్రిన్సిపల్ డాక్టర్. సిహెచ్.కేశవరావు గురువారం తెలియజేసారు. అవార్డు గ్రహీత కుమారి సంధ్యారాణిని ప్రిన్సిపాల్ కేశవరావు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపక సిబ్బంది కో-ఆర్డినేటరుని అభినందించారు.

పౌష్టికాహార స్టాల్స్ ను పరిశీలించిన ఎమ్మెల్యే

అంగన్వాడీ కార్యకర్తలకు ప్రశంసల జల్లు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కుమ్మపల్లి గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరంలో భాగంగా ఐసీడిఎస్ ఆధ్వర్యంలో కుమ్మపల్లి, కృష్ణారాయుడుపేట అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పరిశీలించారు. సుమారు 20రకాల వంటకాలను తయారు చేసి ప్రదర్శనలో పెట్టగా ఎమ్మెల్యే కొన్ని వంటకాలను రుచి చూసి అంగన్వాడీ కార్యకర్తలను ప్రసంశించారు. అంగన్వాడీ కేంద్రాలలో కూడా ఇదేమాదిరిగా పౌష్టికాహారాన్ని చిన్నారులకు అందించాలని సూచించారు. గర్బిణీలు బాలింతలు అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకొని తమ ఆరోగ్యంతో పాటు పిల్లల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఐసీడిఎస్ సూపెర్వైజర్ భాగ్యవతి, గ్రామసర్పంచ్ నౌడు అరుణ, శ్రీను దంపతులు,ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు,స్వప్న దంపతులు, మండల వైసీపీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు, జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, మాజీ ఎంపీపీ భర్త దొగ్గ శ్రీను,కృష్ణారాయుడుపేట సర్పంచ్ చెల్లుబోని బాలబాబు,వైసీపీ నాయకులు వేచలపు పైడంనాయుడు, బీల సతీష్, తహసీల్దార్ ప్రసన్నకుమార్, వైస్సార్ క్రాంతిపథం ఏపీఎం రొంగలి శ్రీనివాసరావు, ఎంఈఓ బాలభాస్కరరావు, సిహెచ్ ఓ ఆంజనేయులు పాల్గొన్నారు.

అటకెక్కిన అమృత సరోవర్..!

- చెరువు అభివృద్ధిని గాలికొదిలేసిన హైవే అధికారులు
- నాడు ఎంతో అట్టహాసంగా ప్రారంభించి .. నేడు నిర్లక్ష్యం
- మట్టి కోసమే చెరువు అభివృద్ధి అంటూ ప్రజల ఆరోపణ

విశాలాంధ్ర-జామి: ఆజాదీకా అమృత మహోత్సవ్‌లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో అట్టహాసంగా అమృత సరోవర్ ప్రాజెక్టులను ప్రవేశ పెట్టారు. ఈ పథకంలో భాగంగా దేశంలోనే అనేక చెరువులు అభివృద్ధికి నోచుకున్నాయి. అందులో భాగంగా జామిలోని జెడి వలస రహదారిలో ఉన్న బడతాం చెరువును ఎన్‌హెచ్ఎఐ తమవంతు అభివృద్ధి చేస్తామని బాధ్యతలు తీసుకుంది. ఈఏడాది జనవరి నెలలో ప్రారంభించి మే నెలలో చెరువును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి అప్పగించాల్సి ఉంది. కానీ ఎంతో అట్టహాసంగా జిల్లా అధికారులతో ప్రారంభించిన హైవే అధికారులు అనంతరం పనులను అటకెక్కించారు. ప్రస్తుతం బడతాం చెరువు పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. మనిషి గట్టుపై నడిచేందుకు కూడా వీలు లేని దుస్థితిలో ఉంది.

మట్టి కోసమే ప్రాజెక్టు బాధ్యతలు తీసుకున్నారా..!

ప్రస్తుతం విశాఖ రాయపూర్ గ్రన్ ఫీల్డ్ రహదారి నిర్మాణం అవుతోంది. ఇందుకుగాను భారీ స్థాయిలో చెరువు మట్టి అవసరమ వుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని రహదారి పక్కనే ఉన్న బడతాం చెరువును అభివృద్ధి బాధ్యతలు తీసుకున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. అత్యంత ప్రమాద కరంగా ఈచెరువులో మట్టి త్రవ్వకాలు జరిపారనేది అందరికీ తెలిసిన రహస్యం. 5.60 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువును రూ.10.50లక్షలతో అభివృద్ధి చేస్తామని ఎన్‌హెచ్ఎఐ చెరువు వద్ద నోటీసు బోర్డు కూడా పెట్టింది. కానీ నేటి వరకు ఒక్క పని కూడా జరగకపోవడంతోపాటు గతంలో పనిచేసిన హైవే నిర్మాణ ప్రతినిధులు నేడు లేకపోవడంతో ఎవరిని అడగాలో తెలియని పరిస్థితి నెలకొంది. మరోవైపు ఈచెరువు బాధ్యతలు తమకు అప్పటించలేదని మండల స్థాయి అధికారులు చెప్పడం విశేషం. జిల్లా కలెక్టర్ ఈవిషయమై ప్రత్యేక దృష్టి సారించి హైవే అధికారులతో సంప్రదించాలని ప్రజలు కోరుతున్నారు.

పైడితల్లమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శ్రీ పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన మెండుగా ఉండాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆకాంక్షించారు. అమ్మవారికి చల్లదనాల సమర్పించే కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం ధకిని వీధి, ప్రాంతాలలో జరిగిన చల్లదనాలు సమర్పించే ప్రక్రియలో ఆయన పాల్గొన్నారు. ఆయా ప్రాంతాలలో చల్లదనాల కార్యక్రమాలను నిర్వహించి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ బవిరెడ్డి సతీష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలలో భాగంగా మూడురోజుల పాటు చల్లదన కార్యక్రమాలు చేపడతామన్నారు. తమ ప్రాంతం నుంచి ఘటాలను ప్రదర్శిస్తూ ఊరేగింపుగా వెళ్లి తొలిరోజు మరిడమ్మ,నూకాలమ్మ, రెండవ రోజు పైడితల్లమ్మ, మూడవరోజు ముత్యాలమ్మ అమ్మవారలకు ఘటాలను సమర్పిస్తామన్నారు. ప్రతి ఇంటి నుండి భక్తులు పాల్గొని అమ్మవారికి పసుపు కుంకాలను చెల్లిస్తామన్నారు. అత్యంత భక్తి భావంతో చల్లదన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రామేశ్వరపు రామారావు, జాడే తులసిరావు, అంబల్ల శివకుమార్,ఉమా తదితరులు పాల్గొన్నారు.

జమ్ముపేటలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో జమ్ముపేట గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం స్థానిక సర్పంచ్ కురిమినెల్లి వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పిటిసి అప్పలనాయుడు, పశుసంవర్ధక చైర్మన్ బెల్లాన బంగారునాయుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరల సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, సొసైటీ చైర్మన్ కురుమినెల్లి శ్రీనివాసరావు,జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు మధుసూదన్ రావు,మండల పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామినాయుడు, తాసిల్దార్ పద్మావతి, మండల పంచాయతీ విస్తరణ అధికారి గాయత్రి, విద్యాశాఖ అధికారి భాను ప్రకాష్, ఏపీఎం నారాయణరావు, ఏపీవో కామేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎండియు ఆపరేటర్ల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

విశాలాంధ్ర-గంట్యాడ : సర్వర్ తరచూ మొరాయిస్తున్న కారణంగా ఆఫ్లైన్లో రేషన్ సరుకులు పంపిణీకి అనుమతించాలని గంట్యాడ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డిని ఎండియూ ఆపరేటర్లు కలిసి సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. ప్రతి నెల ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు గ్రామాల్లో పంపిణీ చేయవలసి ఉందని సర్వర్ మొరాయింపు కారణంగా ఇంతవరకు 30 శాతం సరుకులు కూడా పూర్తి చేయలేకపోయామని తాసిల్దార్ కు తెలియజేశారు 15వ తేదీ గడువుకు మూడు రోజులే సమయం ఉందని ఈలోగా పూర్తి చేయడం కష్టమని ఆఫ్లైన్లో అనుమతి ఇవ్వాలని కోరారు ఈ మేరకు తాసిల్దార్ నీలకంఠేశ్వరరరెడ్డి స్పందిస్తూ ఎన్ డి యు ఆపరేటర్ల సమస్యను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు.

కాంట్రాక్ట్ వర్కర్లను పస్తులతో వెట్టి చాకిరి

పట్టించుకోని పాలకులు.....

ఏఐటియుసి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం

విజయనగరం జిల్లా బొబ్బిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మునకాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన తెలియజేస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-బెలగాం : మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్లను, సెక్యూరిటీ గార్డులను, సూపర్వైజర్లను పస్తులతో వెట్టి చాకిరి చేయిస్తున్న మానవత్వం లేని కాంట్రాక్టర్లు, కనీసం ప్రభుత్వ పాలకులు పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఆవరణలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో యూనియన్ జిల్లా సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి విచ్చేసిన బుగత అశోక్ మాట్లాడుతూ ఆసుపత్రులలో ఉన్న రోగులకు ఇబ్బంది కలగకుండా, ప్రాణాలు లెక్కచేయకుండా ఆసుపత్రులను శుభ్రం చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు, దగ్గరుండి ప్రతి పనిని పరిశీలిస్తున్న సూపర్వైజర్లు, ఆసుపత్రిని కంటికి రెప్పలా కాపాడుతున్న సెక్యూరిటీ గార్డులకి టివిటి గ్రూప్, స్మార్ట్ లేండ్ గ్రూప్ కాంట్రాక్టర్లిద్దరూ ఎవరి దన్నో చూసుకుని 3నెలలుగా జీతాలు చెల్లించకుండ పస్తులు పెట్టి వెట్టి చాకిరీ చేయించుకుంటారా అని మండిపడ్డారు. ప్రభుత్వం వర్కర్ల జీవితాలను దళారీ వ్యవస్థ చేతుల్లో పెట్టేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళారీ చేతుల్లో పెట్టడం వల్ల పెరిగిన వేతనాలు ఇవ్వకుండా, ప్రతి నెలా సక్రమంగా జీతాలు చెల్లించకుండా వర్కర్ల బ్రతుకులతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. శ్రమకి తగిన జీతం లేక, ప్రతి నెల జీతాలు అందక పోవడం వలన ప్రభుత్వాలు పెంచు తున్న ధరల భారాలను తట్టుకోలేక అప్పులపాలై వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంట్రాక్టరు మారిన తర్వాత 20 మాసాలు నుంచి పిఎఫ్ ఎంత జమ అవుతుందో, ఈఎస్ఐ ఎంత కటింగ్ చేస్తున్నారో ఇంతవరకు పే స్లిప్పులు ద్వారా తెలియజేయకుండా నాటకాలాడుతూ తక్కువ వేతనాలు చూపిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. పెద్దాసుపత్రి నేడు మెడికల్ కాలేజి అయినందున వార్డులు పెరగడం వలన ఆసుపత్రిలో సరిపడా వర్కర్లను నియమించకుండా తక్కువమంది వర్కర్లతో వెట్టిచాకిరీ చేయించుకుని ప్రభుత్వం జారీ చేసిన జీవో 549 ప్రకారం జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టరు కార్మికులందర్నీ మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తక్షణమే అధికారులు స్పందించి పెండింగ్ జీతాలు చెల్లించి, ప్రభుత్వం ఇచ్చిన జీఓల ప్రకారం కాంట్రాక్టర్ల చేత జీతాలు ఇప్పించి వర్కర్ల సమస్యలు సామరస్యంగా పరిష్కారం చేయలేని పక్షంలో రానున్న రోజుల్లో ఎఐటియుసి ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. తరువాత జరగబోయే పరిస్థితులకి మీరే బాధ్యత వహించాల్సి వస్తుందని బుగత అశోక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు, సుపర్వైజర్లు పాల్గొన్నారు.

రూ.550 కోట్లతో జిల్లాలో గృహ నిర్మాణాలు

కృష్ణపల్లి లో వైభవంగా గృహప్రవేశాలు కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం నేడు లాంచనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కాకినాడ జిల్లా సామర్లకోటలో ప్రారంభించగా, జిల్లాస్థాయిలో పార్వతీపురం మండలం క్రిష్ణపల్లిలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ నిశాంత్ కుమార్, స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావుముఖ్య అతిధిలుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు శుభదినమని అన్నారు.దాదాపు రెండేళ్లుగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగమంతా శ్రమించి నేడు రాష్ట్రావ్యాప్తంగా 7.43 లక్షల గృహాలను పూర్తిచేసి ప్రారంభించుకునే స్థాయికి తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లాలో క్రిష్ణపల్లిలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. గత ఏడాది జిల్లా ఆవిర్భావం నాటికి వెనుకబడి ఉన్నప్పటికీ, నాటి నుండి నేటివరకు చేపట్టిన పనుల పురోగతితో 4వ స్థానం రావడం అభినందనీయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంకా ముందుకు తీసుకువెళ్ళాల్సిన అవసరం ఉందని, ఇంకా పునాదులు, ఆపై స్థాయిలో ఉండే గృహాలు ఉన్నాయని,వాటిని కూడా పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ గ్రామంలో ఇళ్ల పట్టాలు కావలసిన వారు ఇంకా ఉన్నారని ఎంఎల్ఏ తెలిపారని, వారందరికీ ఖాళీలు చూసి 90 రోజుల్లోగా భర్తీ చేసి పట్టాలు ఇవ్వాలని ఆర్డీవో ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కాలనీలో ఇంకా ఎవరికైనా ఇంటి స్థలాలు అవసరమైతే రెండు వారాల్లోగా మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. మంచినీటి సరఫరా కోసం బిసి కాలనీలో 150 కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని శాసనసభ్యులు చెప్పారని, ఆ పనులు పూర్తిచేయిస్తామని అన్నారు. ఐటిడిఎ పరిధిలోని మండలాలకు రూ.1.20కోట్లు, ఇతర అర్బన్ మండలాలకు రూ.60 లక్షలు చొప్పున నరేగా నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. జిజిఎంపీ క్రింద మరో రూ.20 లక్షలు మంజూరు కానున్నట్లు తెలిపారు. కాలనీలోని సిసి రోడ్లకు మంజూరు ఉత్తర్వులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ క్రిష్ణపల్లిలో 4.80 ఎకరాలలో 124 మందికి ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోవిందరావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత,రాష్ట్ర టిడ్కో చైర్ పర్సన్ ప్రసన్నకుమార్ , గృహ నిర్మాణ సంస్థ బోర్డు డైరెక్టర్ భోగిలత, పథక సంచాలకులు టి.రమేష్, బలిజిపేట, సీతానగరం మండల అధ్యక్షులు గుడివాడ నాగమణి, బలగ రమణమ్మ, ఏ.ఎం.సి చైర్మన్ మరడాన భాగ్యశ్రీ, మునిసిపల్ ఉపాధ్యక్షులు గున్నేష్, రుక్మిణి, పార్వతీ పురం మండల ఉపాధ్యక్షులు బి.రవికుమార్, జెడ్.పి.టి.సిలు రేవతమ్మ, రవి కుమార్,బాబ్జి, క్రిష్ణపల్లి ఉప సర్పంచ్ లంక శ్రీదేవి, గృహ నిర్మాణ సంస్థ ఇంజినీర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష రోగుల పాలిట వరం : ఎమ్మెల్యే జోగారావు

- కోట సీతాపురంలో 450మంది రోగులకు వైద్యసేవలు

విశాలాంధ్ర-సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష రోగుల పాలిటవరమని ఎమ్మెల్యే జోగారావు, మండల స్పెషల్ ఆఫీసర్ రామచంద్రరావు డిఐఓ డాక్టర్ జగన్మోహన్, ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డిలు తెలిపారు.గురువారంనాడు మండలంలోని కోటసీతారాంపురంలోని పాఠశాల ఆవరణో జరిగిన జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. శిబిరంవద్ద ఏర్పాటుచేసిన కౌంటర్ల ద్వారా అందజేస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. 450మందికి పైగా రోగులకు వైద్యసేవలు అందించారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారితో పాటు ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి, బొంగు చిట్టిరాజు, పోల ఈశ్వరనారాయణ, కొట్నాన రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.వైద్యశిబిరంలో పెదంకలం,సీతానగరం పిహెచ్సి వైద్యులు రాధాకాంత్,లావణ్య ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు నర్సింహా, ప్రదీప్ లు తనిఖీలు నిర్వహించి మందులు అందజేశారు.కంటి తనిఖీలు కూడా నిర్వహించారు.అంగన్వాడీ సిబ్బంది పౌష్టికాహారం స్టాల్ ఏర్పాటు చేయగా ఐసీడీఎస్ పిఓ సుగుణ, సూపర్ వైజర్ పూర్ణిమా, అంగన్వాడి కార్యకర్తలు,సహాయకులు పాల్గొని వారి సేవలను వివరించారు.ఎంపిడిఓ మహేష్ రెడ్డి, ఎంఈఓ సూరిదేముడు, హెచ్ ఎం చుక్క శ్రీదేవి,సర్పంచులు ఉడమల జయలక్ష్మి, భాస్కరరావు, ఎంపిటిసి యాల్లఅరుణకుమారి, నాయకులు కుమార్, వెంకటరమణ సచివాలయంసిబ్బంది కామేశ్వరరావు, బొంగు రోహిణీ, చుక్క ఉదయ్,పల్ల లక్ష్మి,రమణమ్మ, త్రినాథ్, వాసు, వెంకటరమణ, శ్రావణి, శాంతమ్మ,దివ్య, ధరణితో పాటు వివిధ సచివాలయంల సిబ్బంది,వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. వైద్య సేవలు, వివిధ కౌంటర్ల ఏర్పాటు, వివిధ రకాల సేవలు పట్ల ప్రజలు, రోగులు సంతృప్తి వ్యక్తంచేశారు.

గిరిజన సమస్యలు పరిష్కరించండి : సిపిఐ

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ డా. డీవీజీ శంకర్ రావ్‌కు పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజనులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, సమస్యల పరిష్కరించాలని కోరుతూ సిపిఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలు తెలియజేస్తూ వినతిపత్రం అందచ్చేశారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ గుమ్మలక్ష్మీపురం మండలంలో 350 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని పోరాటం చేస్తున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోకుండా తాత్సరం చేయడం జరుగుతుందని, ఇల్లు లేని 350 మంది గిరిజనులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని వినతిపత్రం ఇవ్వడమైనది, ఇళ్ల స్థలాలు అడుగుతున్న గిరిజనులపై పోలీస్ నిర్బంధం ఆపాలని, ఇళ్ళు లేని గిరిజనులు అందరికి కూడా ఇళ్ల స్థలాల మంజూరు చేయాలని దరఖాస్తులు ఇవ్వడమైనదని అన్నారు. తిత్తిరి పంచాయతీ పరిధిలో ఏనుగులు సంచారం వలన బీభత్సం సృష్టించడం, ఇళ్లను తిరగదోయడం జరుగుతుందని, అలాగే గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులను, తిండి గింజలను ధ్వంసం చేస్తూ, రాత్రిళ్ళు గిరిజన గూడెంలోకి వచ్చి దాడి చేయడంతో గిరిజనులు చాలా భయపడుతున్నారని ఏనుగులను జూకైనా, అడవిలో కైనా తరలించి ఏనుగులు సమస్యలు పరిష్కరించవలసినదిగా కోరా మన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, సహాయ కార్యదర్శి టి. జీవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, సిపిఐ సమితి సభ్యులు మండంగి లింగరాజు,

కిషోర్ దేవ్ ను పరామర్శించిన విజయరామరాజు

విశాలాంధ్ర-కురుపాం: మాజీ కేంద్ర మంత్రి వైరిచర్ల. కిషోర్ చంద్ర దేవ్ ను మాజీమంత్రి తెలుగు దేశం పార్టీ నాయకులు శత్రుచర్ల. విజయరామరాజు గురువారం ఉదయం పరామర్శించారు. ఇటీవల చెన్నైలో అకస్మాత్తుగా గుండె పోటుతో కిషోర్ దేవ్ చెల్లి కుసుమాంజలీ దేవి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన గురువారం కురుపాం లో కిషోర్ దేవ్ ఇంటికి వచ్చి పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఇన్చార్జి తోయక జగదీశ్వరి ,ఐదుమండలాల నాయకులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి: డీఈవో

విశాలాంధ్ర-మక్కువ, మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరచాలని మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ సూచించారు. గురువారం మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాటు ములక్కాయ వలస ఆదర్శ పాఠశాలను ఆయన తనిఖీ చేసి ఉపాధ్యాయ బృందంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయ బృందం కృషి చేయాలన్నారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారులు పెంట సత్యనారాయణ తో పాటు శ్యామ్ సుందర్ అలాగే ప్రధాన ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరి రైతులకు పరిహారం ఇవ్వాలి : సిపిఐ

విశాలాంధ్ర-కురుపాం: ఏనుగుల దాడిలో ధ్వంసం అయిన ఇళ్లు , పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని సిపిఐ జాయింట్ యాక్షన్‌కమిటీ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు. ముత్తరనాయుడుగూడ హిమ్మరిక నాగేశ్వరావు ఇల్లు, ఇతర రైతులు పొలాలు ఈసందర్భంగా సిపిఐ నాయకులు పరిశీలించారు.

ప్రజారోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం

ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ప్రజారోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట మండలం, ఎస్.కోట-5 గ్రామ సచివాలయం పరిధిలోని, ఎస్.కోట మేజర్ పంచాయితీ మధుర గ్రామం సీతంపేటలో గురువారం ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేందుకే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తోందని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్షతోనే ఆరోగ్యాంధ్రప్రదేశ్ ఆశయం నెరవేరుతుందని వెల్లడించారు. ఇంటి వద్దకే పథకాల తో పాటు గ్రామం ముంగిటకే వైద్యం అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ప్రయివేటు వైద్యం ఖరీదైన నేపథ్యంలో గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అనారోగ్య సమస్యలను గుర్తించి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య సేవలు సక్రమంగా అందజేస్తే సామాన్యులు ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లరని తెలిపారు. ఒపిలు ఎక్కువగా వైద్య సిబ్బంది దగ్గర ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఎన్నో ఏళ్ల నుంచి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి జగనన్న ఆరోగ్య సురక్ష ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తదుపరి, శిబిరం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, ఓపి రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఐటి రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రం, వైద్యుల గదులు, మందులిచ్చే కౌంటర్, న్యూట్రిషన్ స్టాల్, కంటి పరీక్షా కేంద్రాలను ఎమ్మెల్సీ సందర్శించారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్య వంతులు ఉండాలన్నారు. ఐ.సి.డి.ఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంపూర్ణ పౌష్టికాహార స్టాలును పరిశీలించారు. కార్యక్రమంలో ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, ఎం.పి.టి.సిలు నాగలక్ష్మి, సింహాచలం, షేక్ బషీర్ (కో-ఆప్షన్), వార్డు మెంబర్లు సత్యవతి, సావిత్రి, స్థానిక నాయకులు ఈశ్వరరావు, మూర్తి, వేమలి గోవింద్, జగదీష్, రాంబాబు, మాజీ ఎం.పి.టి.సి వెంకట అప్పారావు, మండలంలోని మాజీ సర్పంచులు కె.వెంకటరావు, పోతయ్య, నాయకులు ప్రసాద్, రమణ, అప్పలరాజు, సతీష్, రవి, పొట్నూరు నాయుడు, పైడిరాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషుబాబు, పంచాయితీ విస్తరణాధికారి లక్ష్మి, వైద్యాధికారులు, పంచాయితీ కార్యదర్శులు, రెవిన్యూ మరియు సచివాలయ సిబ్బంది, ఐ.సి.డి.ఎస్ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంరక్షణ కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

శృంగవరపుకోట : రాష్ట్ర ప్రజల సంరక్షణ కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆరోగ్య సురక్ష ఒక వరమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట శివారు సీతంపేట 5వ గ్రామ సచివాలయం పరిధిలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే కడుబండి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైద్య సిబ్బంది, వైద్యులను అందుబాటులో ఉన్న వైద్య పరీక్షలు, మందులు, ప్రత్యేక నిపుణులు ఎవరు వచ్చారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన వైద్య పరీక్షలు అన్నీ కూడా చేయించుకోవాలని కోరారు. ఇలాంటి గొప్ప కార్యక్రమం భారత దేశంలో ఎక్కడా లేదని కేవలం ఆంధ్రప్రదేశ్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం వల్లే ఇలాంటి మంచి ఆలోచన చేశారని తెలిపారు. అనంతరం సంవత్సరం క్రితం కరెంట్ షాకునకు గురై మృతి చెందిన కొర్రయి హేమంత్ తల్లి కొర్రయి లక్ష్మీ అనే మహిళకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ఒక లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, ఉప సర్పంచ్, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, టౌన్ అధ్యక్షులు షేక్ రెహమాన్, పోతనాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, తలారి సర్పంచ్ అనంత్, సీతంపేట ఎంపీటీసీ సరిత నాగలక్ష్మి, వార్డ్ మెంబర్లు చింతల సత్యవతి, వేమలి సావిత్రి, మజ్జి శేఖర్, సీతంపేట నాయకులు చింతల నారాయణ మూర్తి,చిప్పడా వెంకటరమణ (డాన్), వేమలి జగదీష్, యలమంచిలి సత్యం , యలమంచిలి ఈశ్వరరావు, యలమంచిలి రాంబాబు, నక్కరాజు నాగరాజు, వెలుచూరి కృష్ణ, వేమలి గోవింద, వెలుచూరి కృష్ణ, విశ్వనాథం, రాజు, నాయుడు, ఎస్.కోట నాయకులు పెనగంటి జగదీష్, సోషల్ మీడియా కన్వీనర్ మామిడి బుజ్జి, వైద్యులు, వైద్య సిబ్బంది, ఎస్.కోట ఎంపీడీవో శేషుబాబు, ఎమ్మార్వో డి.శ్రీనివాసరావు, పంచాయతీ ఈవో కన్నబాబు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అడగకుండానే అన్ని ఇస్తున్న జగనన్న ...

ఎమ్మెల్యే కడుబండి

వేపాడ: రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు ఏమి కావాలో తనంతట తాను తెలుసుకొని అడగకుండానే అన్ని ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మనందరం రుణపడి ఉన్నామని శృంగవరపుకోట ఎమ్మెల్యే పడకండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కుమ్మపల్లి సచివాలయ పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరై వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అలాగే జగనన్న కంటి వెలుగు పథకంలో భాగంగా వృద్ధులకు కళ్లద్దాలను ఆయన చేతుల మీదుగా అందించారు. ఐసిడిఎస్ అధికారుల ఆదేశానుసారం అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్స్ను ఆయన పరిశీలించి రుచులను మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపెర్వైజర్ భాగ్యవతి, గ్రామసర్పంచ్ నౌడు అరుణ, శ్రీను దంపతులు,ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు,స్వప్న దంపతులు, మండల వైసీపీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు,జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, మాజీ ఎంపీపీ భర్త దొగ్గ శ్రీను,కృష్ణారాయుడు పేట సర్పంచ్ చెల్లుబోని బాలబాబు,వైసీపీ నాయకులు వేచలపు పైడంనాయుడు, బీల సతీష్, తహసీల్దార్ ప్రసన్నకుమార్, వైస్సార్ క్రాంతిపథం ఏపీఎం రొంగలి శ్రీనివాసరావు, ఎంఈఓ బాలభాస్కరరావు, సిహెచ్ ఓ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు శ్రీరామరక్ష : ఎమ్మెల్యే బడుకొండ

నెల్లిమర్ల: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే బద్దుకొండ అప్పల నాయుడు అన్నారు. మండలంలో గుషిణిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 45 రోజులు పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, వైసిపి మండల అధ్యక్షులు చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీలు పతివాడ ఎంపీటీసి సభ్యులు చనమల్లు స్వాతి, సారిక వైకుంఠం, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, తహశీల్దార్ ధర్మరాజు, ఎంపీడీఓ రామారావు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్యసురక్షలో అంగన్వాడీ స్టాళ్ల ద్వారా అవగాహన

సీతానగరం: మండలంలోని జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది ఆధ్వర్యంలో అంగన్వాడీ స్టాళ్లను ఏర్పాటుచేసి అందరికీ పోషకాహార విలువలుగూర్చి తెలియజేస్తున్నట్లు ఎంపిడిఒ కృష్ణ మహేష్ రెడ్డి,ఐసీడీఎస్ పిఓ సిహెచ్, సుగుణకుమారి, సూపర్ వైజర్ పూర్ణిమ, ఎంఈఓ సూరిదేముడు, హెచ్ ఎం చుక్క శ్రీదేవిలు తెలిపారు.గురువారం కోట సీతారామ పురం గ్రామసచివాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటుచేసిన స్టాల్ వద్ద సిబ్బందితో కలిసి మాట్లాడారు. గర్భవతులు,బాలింతలు మరియు ఆరు సంవత్సరాల లోపు పిల్లలలో రక్త హీనత, లోపపోషణ నివారణకు పోషకాహార ప్రదర్శన చేస్తున్నట్లు తెలిపారు.గ్రామాల్లో లభించేమునగాకు ప్రత్యేకత గూర్చి వివరించారు. నాపల్లెంలో సమతుల్య ఆహారంగూర్చి చెబుతూ పలురకాల పోషకాహారాలు, కూరగాయలు పళ్ళు ప్రదర్శననునిర్వహించారు. కలెక్టర్, జిల్లా పిడి అదేశాలు సూచనలు సలహాల మేరకు అన్ని సచివాలయంలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో స్టాళ్లు ఏర్పాటుచేసి అందరికీ పోషకాహార విలువలు గూర్చి వివరించారు. వారి స్టాల్ ను ఎమ్మెల్యే జోగారావు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు సందర్శన చేసి సంతృప్తి వ్యక్తంచేశారు.

ఆర్టీసీ కార్యాలయంలో స.హ చట్టం అమలు చేయాలి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్ కోట ఆర్టీసీ డిపో కార్యాలయంలో సహ చట్టం అమలు చేయమని డిపో మేనేజర్ కె.రమేష్ కి జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు డి.సూర్యారావు గురువారం వినతిపత్రం అందజేశారు. ముందుగా ఏజీఎల్ కళాశాలలో సహ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా సమన్వయ కమిటీ మెంబర్ డి.సూర్యారావు మాట్లాడుతూ చట్టాన్ని వినియోగించుకునే దరఖాస్తుదారునికి రాయడం, చదవడం రాకపోయినా పరవాలేదని తెలిపారు. చదువుకున్న వారికి మాత్రం కనీస అవగాహన కొరకు ఐదు, ఆరు, ఏడు సెక్షన్లు తెలిసి ఉంటే మంచిదన్నారు. అలాగే ఫిర్యాదులు అప్పీల్ కొరకు 18, 19 సెక్షన్లు తెలిస్తే సరిపోతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల అధిపతులు చట్టం అమలులో కీలక బాధ్యత తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమానికి సహ కార్యకర్త ఎల్.సాంబమూర్తి, కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యం

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

నియోజకవర్గ స్థాయి ఎస్‌జిఎఫ్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణంలోని ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ క్రీడా మైదానంలో ఎస్.కోట నియోజకవర్గ స్థాయి ఎస్.జి.ఎఫ్ బ్యాడ్మింటన్ పోటీలను ఎమ్మెల్సీ, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుకూరి రఘురాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘురాజు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని గుర్తు చేశారు. క్రీడలు చదువుకు ఆటంకం కాదని తెలిపారు. క్రీడల సర్టిఫికెట్స్ వలన అటు చదువులకు ఇటు ఉన్నత ఉద్యోగాలకు ప్రభుత్వం ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని ఎమ్మెల్సీ రఘురాజు అన్నారు. మండల క్రీడా కోఆర్డినేటర్ పొట్నూరు శ్రీరాములు మాట్లాడుతూ ఈ నియోజకవర్గ స్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్ 14 & 17 బ్యాడ్మింటన్ టోర్నమెంట్, ఎంపిక పోటీల్లో నియోజకవర్గంలో ఉన్న 5 మండలాల నుంచి వందమంది బాలురు బాలికలు పాల్గొన్నారని, పోటీల్లో వీరు మన నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో, మండల కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీరాములు, ఎస్ కోట ఎంఈఓ 2 బి.నరసింహారావు, గొల్జాం ప్రధానోపాధ్యాయులు, కొత్తవలస క్రీడా కోఆర్డినేటర్ ఎమ్.పాప, ఎల్ కోట కోఆర్డినేటర్ వెంకట్రావు, జామి కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఆర్. జగదీశ్వరరావు, ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను డిఐఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-బెలగాం: కోటసీతారాం పురంలో జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు గురువారం తనిఖీ చేశారు. ప్రతీ కౌంటర్ వద్ద ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఇంటింటి ఆరోగ్య సర్వే లో ఎంతమందికి టోకెన్లు అందజేశారని, శిబిరం వద్ద కొత్తగా ఎంత మందిని నమోదు చేశారని వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. ఒపి నమోదు వివరాలు రికార్డులో పరిశీలించారు. పలు ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారిలో అయా రోగాలవారీగా ఎంతమంది వైద్య సేవలు వినియోగించుకుంటున్నారని అడిగారు. ముఖ్యంగా జెఎఎస్ లో ఆరోగ్య తనిఖీల్లో కొత్తగా గుర్తించిన బిపి,మధుమేహం,రక్త హీనత గల కిశోర బాలికలు,కఫం పరీక్షల ద్వారా కొత్తగా నమోదు అయిన క్షయ వ్యాధిగ్రస్తులు, కళ్ళ తనిఖీలకు వచ్చినవారిలో కేటరాక్ట్ ఆపరేషన్లకు ఎంత మందిని గుర్తించారు, అసాంక్రమిక వ్యాదుల గురించి ఇవ్వబడిన చిత్రాలతో కూడిన చార్టులను ప్రజలకు చూపిస్తూ అవగాహన కల్పించాలన్నారు. అనంతరం అంగన్వాడీ స్టాల్ ను పరిశీలించి ఎంతమంది గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ ఎం. రాధాకాంత్, డాక్టర్ ఉషారాణి, స్పెషలిస్ట్ వైద్యులు, పంచాయతీ సెక్రటరీ కామేశ్వరరావు, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బెలగాం/బలిజిపేట : బలిజిపేట మండలం చిలకలపల్లి లో జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు గురువారం తనిఖీ చేశారు. ఎంపిడిఓ కె. విజయలక్ష్మితో కలసి ప్రతీ కౌంటర్ వద్ద ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఇంటింటి ఆరోగ్య సర్వేలో ఎంతమందికి టోకెన్లు అందజేశారు, శిబిరం వద్ద కొత్తగా ఎంత మందిని నమోదు చేశారు వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. ఒపి నమోదు వివరాలు రికార్డులో పరిశీలించారు. పలు ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారిలో ఆయారోగాల వారీగా ఎంతమంది వైద్య సేవలు వినియోగించుకుంటున్నారని అడిగారు. ముఖ్యంగా జెఎఎస్‌లో ఆరోగ్య తనిఖీల్లో కొత్తగా గుర్తించిన బిపి, మధుమేహం, రక్తహీనత గల కిశోర బాలికలు, కఫం పరీక్షల ద్వారా కొత్తగా నమోదైన క్షయ వ్యాధిగ్రస్తులు, కళ్ళ తనిఖీలకు వచ్చిన వారిలో కేటరాక్ట్ ఆపరేషన్లకు ఎంతమందిని గుర్తించారు, అసాంక్రమిక వ్యాదుల గురించి ఇవ్వబడిన చిత్రాలతో కూడిన చార్టులను ప్రజలకు చూపిస్తూ అవగాహన కల్పించాలన్నారు. అనంతరం అంగన్వాడీ స్టాల్ ను పరిశీలించి ఎంతమంది గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలజంగి సుందరరావు, ఎంపిటిసి బోనెల మల్లిక, ప్రసాదరావు, పిహెచ్సి వైద్యాధికారులు డి. క్రాంతి కిరణ్మయి, శశిధర్, స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ సీతారామరాజు, డాక్టర్ దుర్గాప్రసాద్, పంచాయతీ సెక్రటరీ ఎ. రామకృష్ణ, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

పేదలకు వైద్యసేవలందించడమే లక్ష్యం

తెలంగాణ యువకుడికి ఉచిత సర్జరీ చేసిన సాయిఆసుపత్రి వైద్యులు

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డా.శ్రీరామమూర్తి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పేదలకు వైద్య సేవలందించడమే లక్ష్యంగా ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామని స్థానిక సాయి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అక్కెన శ్రీరామమూర్తి తెలిపారు. గురువారం సాయి ఆసుపత్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సత్యసాయి బాబా 98వ పుట్టినరోజు సందర్భంగా ఈ ఏడాది 98 ఉచిత ఆపరేషన్లు చెయ్యడానికి నిర్ణయించామని తెలిపారు. ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రం కోదాడ పట్టణానికిచెందిన మందవ నిఖిల్ అనే యువకునికి ఇఎన్ టి వైద్యులు డాక్టర్ సతీష్ విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించారని తెలిపారు. సుమారు లక్ష రూపాయల వరకు ఈ ఆపరేషన్ కు ఖర్చు అవుతుందని అయినప్పటికీ ఉచితంగా శస్త్ర చికిత్స నిర్వహించినట్లు తెలిపారు. 98 ఉచిత ఆపరేషన్ల కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని, ఇప్పటికే అర్హులైన వారు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని, మరో 2 నెలల్లో ఈ కార్యక్రమం పూర్తవుతుందని తెలిపారు. సత్యసాయిబాబా సేవా స్ఫూర్తితో ప్రతీ ఏటా ఈ విధమైన సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఇఎన్ టి వైద్యులు సతీష్ మాట్లాడుతూ ముక్కు లోపల దూలాన్ని సరిచేసే సెప్టోప్లాస్టీ, రైనోప్లాస్టీ అనే రెండు అపరేషన్లు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ సమావేశంలో ఆసుపత్రి ఎండీ అక్కెన లక్ష్మీ, డాక్టర్ అక్కెన బాలనాగశ్రీకర్ పాల్గొన్నారు.

గృహప్రవేశాలకు లబ్ధిదారులను సిద్ధం చేయండి

ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-వేపాడ: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన జగనన్న లేఅవుట్ లో ఇల్లు నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారులను సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన వేపాడ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో హౌసింగ్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లేఔట్ లో ఇల్లు నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారుల డేటాను సమగ్రంగా సిద్ధం చేయాలని తదుపరి గృహప్రవేశాలకు తేదీ ఖరారు చేసిన రోజున లబ్ధిదారులందరిని గృహప్రవేశాల దగ్గరకు తీసుకురావాలన్నారు. అలాగే మండలానికి వెయ్యి వరకు జగనన్న లేఔట్ ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్నదని ఇదివరకే 350 జగనన్న లేఅవుట్ ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని, ఇంకా మండలానికి 650 జగనన్న లేఅవుట్ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అందుకు అవసరమైన స్థల పరిశీలన తహసిల్దార్ రెవిన్యూ సిబ్బంది ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే గడపగడప లో తిరిగినప్పుడు వెయ్యి మందికి పైగా ఇళ్ల స్థలాలు కావాలని తమ నివేదికలు అందాయని వాటిని సచివాలయలో పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు ఆన్లైన్ చేసి అర్హులను గుర్తించాలని, అలా చైన్ పక్షంలో పంచాయతీ కార్యదర్శులు విఆర్ఓపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు డిసిసిబి చైర్మన్ వి.వి చినరాము నాయుడు,జెడ్పిటిసి సేనాపతి అప్పలనాయుడు, పంచాయతీ రాజ్ జోనల్ ఇన్చార్జ్ మెరపల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ఎం.జగ్గు బాబు సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు, జేసీఎస్ కన్వీనర్ భోజంకి శ్రీను, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వర రావు, ఎంపీడీవో పట్నాయక్ తహసీల్దార్ ప్రసన్నకుమార్, హౌసింగ్ జేఈ జి అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.టీ. కమిషనర్ ఏజెన్సీ పర్యటన

మూలంగా భద్రగిరి పిటిజి సందర్శన

విశాలాంధ్ర-గుమ్మ లక్ష్మీపురం : ఎస్.టీ. కమిషనర్ ఏజెన్సీ పర్యటన మూలంగా భద్రగిరి పిటిజి సందర్శన నిమిత్తం అక్కడ విద్యార్థులు ఆరోగ్య, విద్య గురించి సిబ్బంధిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుండి సిముడు గూడలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ నుండి స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని గిరిజన సంఘం, గిరిజన నాయకులను ఏజెన్సీ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. గిరిజన సంఘాలు ఇచ్చిన వినతిపత్రాలు స్వీకరించారు.

ఆర్టీసీ డిపోలో ఉచిత నేత్ర తనిఖీ శిబిరం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా స్థానిక శృంగవరపుకోట ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ కె.రమేష్ ఎల్.వి.ప్రసాద్ వైద్య విజ్ఞాన సంస్థ విశాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర తనిఖీ శిబిరాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ఆర్టీసీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మొత్తం 70 మందికి పరీక్షలు చేసి 50 మందికి పైగా కళ్లద్దాలు సూచించినట్టు వైద్య సిబ్బంది వెల్లడించారు. ఇద్దరిని శస్త్ర చికిత్సల నిమిత్తం ఆసుపత్రికి రిఫర్ చేశారు. టీం కోఆర్డినేటర్ సోములు, నేత్ర వైద్యులు ఆనందకుమార్, అప్పలరాజు, సీహెచ్ వెంకటరమణ, బి.కృష్ణ, సీహెచ్ తిరుపతి రావు, బిదిశా తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పైపులైన్‌లో లీకేజీలతో కలుషితమౌతున్న జలం!

నాసిరకం సామగ్రిని వేయటం వల్ల నేడ ఈ పరిస్థితి



విశాలాంధ్ర-వంగర : మండలంలో మెట్ట మగ్గూరు కొండమీద నిర్మించిన మంచి నీటిపథకం పైపు లైన్ పాడై ఎక్కడ కక్కడే లీకులు ఏర్పడి చాలావరకూ నీరు బయటకు పోతుందని, ఈ లీకుల వల్ల మంచినీరు కలుషిత మౌతుందని స్థానికులంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైపు లైన్ ప్రధాన,తదితర గ్రామాల్లో గల పైపు లైనులు పగిలి పొయి నీరు వ్యర్థంగా పోవటం మే కాకుండా, ఆ నీరు బయటకు వస్తూ,మరలా ఆలీ కులు ద్వారాను లోపలకు వెళ్లి గ్రామాలకు వెళ్ళే నీరులో కలిసి, అంతేకాకుండా ప్రధాన పైపు లైన్ కు మధ్య,మధ్యలో ఏర్పాటు చేసిన చిన్న ట్యాంకులు ద్వారా నీరు బయటకు వచ్చి, బయటకు వచ్చిన నీరు పూర్తిగా కలుషితమై, ఆ కలుషిత నీరు పైపు లైను ద్వారా గ్రామాలకు సరఫరా అవుతుందన్న ఆరోపణలున్నాయి. ఇలాంటి నీరు గ్రామాలకు సరఫరా అయినప్పటికీ సంబంధిత అధికారులు పూర్తిగా పట్టించుకోవటం లేదని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో మెట్ట మగ్గూరు వద్దను గల ప్రధాన పైపులైనుపాడై ప్రస్తుతం నీరు బయటకు పోతుంది.ఇదేకాకుండా ఇటీవలగా ఇక్కడే పలుచోట్ల పైపులైన్ కు లీకులు ఏర్పాటు కావటం,వాటికి నామమాత్రపు మరమ్మతులు చేపట్టి నట్లు తెలిసింది.గురువారం నాడు ప్రధాన పైపులైన్ ద్వారా లీకులు ఏర్పడి నీరు బయటకు పోతుంది. అదేవిదంగా మద్దువలస గ్రామంలో మూడు చోట్ల పైపుకు ఏర్పడ్డ లీకులు వల్ల వ్యర్థంగానీరు పోతుంది.దీంతో గ్రామాలకు అనుకున్నంత మేరకుమంచి నీరు సరఫరాకావటం లేదన్న ఆరోపణలు న్నాయి. వంగర, రేగిడి మండలాల్లో గల సుమారుగా 29 గ్రామ పంచాయతీల్లో గల గ్రామాలకు మంచినీరు సరఫరా చేయవలసి ఉంది. మంచినీటి పథకం నిర్మాణ సమయంలో సంబంధిత అధికారులు పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ నాణ్యత లేని పైపులు, తదితర వాటిని వేయటం వల్లధిత అధికారులు పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ నాణ్యత లేని పైపులు,తదితర వాటిని వేయటం వల్ల నేడు ఈ మంచినీటి పథకానికి ఇలాంటి పరిస్థితి దాపురించదని సర్వత్రా ఆరోపణలున్నాయి. నిర్మాణ సమయంలో నాణ్యత తో కూడిన పైపులు తదితరవాటిని అమరిస్తే ఈ రోజు ఇలాంటి పరిస్థితిఉండదని,నాడు నాసిరకం సామగ్రిని వేయటం వల్ల నేడు నిత్యం ఈ మంచినీటి పథకానికి లీకులు వల్ల నిత్య మరమ్మతులకు గురై ఎప్పుడు ఏ గ్రామానికి నీరు సప్లై అవుతుందో లేదో తెలియని పరిస్థితి ఉంది.ప్రధాన పైపు లైనకు మధ్య,మధ్యన ఏర్పాటు చేసిన చిన్న,చిన్న కుండీలుపాడవ్వటం వల్ల నీరు కుండీ నిండబయటకు వచ్చిన నీరు పూర్తిగా కలుషితమై, ఆ నీరు గ్రామాలకు సరఫరా అవుతున్నట్లు కనిపిస్తుంది.ఇలాంటి నీరు సరఫరా కావటం వల్ల గ్రామాల్లో మంచి నీటి పథకం నుంచి సరఫరా చేసిన నీటిని తాగునీరుగాఉపయోగించకుండా ఒక్క వాడుక నీరుగా ఉపయోగిస్తున్నట్ల పలుగ్రామాల ప్రజలు తెలియ జేస్తున్నారు

నాటు సారా పై దాడులు

ఒకరు అరెస్ట్ ఇద్దరిపై కేసు నమోదు

ఎక్సైజ్ సీఐ ఉపేంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్ వారి ఆదేశాల మేరకు బుధవారం రాత్రి పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో ఇందిరా కాలనీ సొండి వినోద్ నాటు సారా ప్యాకింగ్ చేసి అమ్మకాలు చేస్తున్నారన్న సమాచారం మేరకు దాడి చేయగా 500 నాటు సారా ప్యాకెట్లు మరియు 160 లీటర్ల నాటు సారా క్యాన్లు సీజ్ చేసి మొత్తం 210 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకుని సొండి వినోద్ ను అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టి మరో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ ఉపేంద్ర తెలిపారు. సదరు వ్యక్తిని రిమాండ్ కు తరలించడం జరిగిందనీఈ దాడుల్లో స్పెషల్ పార్టీ సిబ్బంది కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

ఘనంగా రామచంద్ర ప్రభువుకి పట్టాభిషేకం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రామచంద్ర స్వామికి గురువారం వైభవంగా పట్టాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బద్దుకొండ అప్పల నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి బాలభోగం, తీర్థగోష్టి నిర్వహించారు. అర్చక స్వాములు పారాయణములు, జపములు హవనములు, పవిత్ర విసర్జనము, పూర్ణాహుతి నిర్వహించి శాంతి కల్యాణం జరిపించి స్వామివారికి అంగరంగ వైభవంగా పట్టాభిషేకం అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ ఇఓ కిషోర్ కుమార్ పర్యవేక్షించారు.

రోడ్డు ట్యాక్స్ తప్పనిసరిగా చెల్లించాలి...

ఎఎంవిఐ లు రమేష్ కుమార్, సత్యనారాయణ..

విశాలాంధ్ర-కురుపాం: ప్రతీఒక్క వాహన దారులు అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండటంతోపాటు రోడ్డు ట్యాక్స్ తప్పనిసరి గా చెల్లించాలనీ ఎఎంవిఐ లు సత్యనారాయణ, రమేష్ లు వాహనదారులకు సూచించారు. పార్వతీ పురం మన్యం జిల్లా ఆర్టీఓ మల్లికార్జున్ రెడ్డి ఆదేశాలు మేరకు గురువారం కురుపాం, గుమ్మలక్ష్మీపురం పురం ,జియ్యమ్మవలస మండలాల్లో రోడ్డు ట్యాక్స్ కలెక్షన్స్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామనితెలిపారు.రోడ్డు ట్యాక్స్ చెల్లించని వాహనాలు కు పెనాల్టీ విదించారు. అలాగే వాహన పరిమితికి మించీ అదికప్యాసింజర్ లతో ప్రయాణిస్తున్న వాహనాల కు అపరాధ రుసుము విధించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరు వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, రోడ్డు ట్యాక్స్ తప్పనిసరి గా కలిగి ఉండాలని, వాహనాల ను నడిపే సమయంలో సెల్ ఫోన్ తో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని ,అలాగే సీటు బెల్టు తప్పనిసరి గా ధరించాలని సూచించారు. రహదారి భద్రత పై డ్రైవర్ లకు అవగాహన కల్పించారు.

ఈ నాలుగున్నర ఏళ్లలో రాష్ట్రం అధోగతిపాలు

మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఈ నాలుగున్నర ఏళ్లలో సీఎం జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి విమర్శించారు. ఎస్.కోట పట్టణంలోని 4, 5 వార్డులలో ఇంటింటికి "మీతోనే మేము.. భవిష్యత్తుకు గ్యారంటీ "కరపత్రాల కార్యక్రమం లో నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి గురువారం పాల్గొన్నారు. ఈ మేరకు నియోజకవర్గ ఇన్చార్జి కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని పక్కన పెట్టేసి, అక్రమ కేసులు తప్ప వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవాచేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ భావిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్షం హోదా కూడా రాకుండా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని అన్నారు. న్యాయం చంద్రబాబు వైపే ఉందని మా అధినేత కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. వైకాపా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా సైకో పోవాలి... సైకిల్ రావాలి... అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్.నాయుడు, వార్డ్ మెంబర్ పెదగాడ రాజు, విశాఖ కాపుగంటి వాసు, ఎస్.కోట టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లేశ్వర రావ్, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరీ రమణాజీ, నియోజకవర్గ తెలుగు యువత అద్యక్షుడు వాకాడ బాలు, సరిస అప్పారావు, వసంత సత్యారావు, బొనంగి జ్యోతి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

చీపురుపల్లి : చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లి పత్తికాయవలసలో గురువారం బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ వైసీపీ నాయకులు చంద్రబాబుపై కక్షపూరితంగా వ్యవహరించి అరెస్టు చేశారని అన్నారు. చంద్రబాబు సుదీర్ఘ కాలం పాటు నిజాయితీతో పరిపాలన కొనసాగించారని అన్నారు. ప్రజలందరూ చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దన్నాన రామచంద్రుడు, శనపతి శ్రీనివాసరావు, దన్నాన సత్యారావు దన్నాన సూరపనాయుడు, మొగసాల రమేష్, బాణాన రామకృష్ణ నాయుడు, డబ్బాడ శ్రీరాములు, కెల్ల రామారావు, మోపాడ తేజేశ్వరరావు, కోరాడ కోటేశ్వరరావు, మీసాల సురేధర్ నాయుడు, బెవర పురుషోత్తమ నాయుడు, గంట్యాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం: నియోజకవర్గం ఇంచార్జి బోనెల విజయ చంద్ర ,మాజీ శాసనమండలి సభ్యులు ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ద్వారపురెడ్డి శ్రీదేవిలు కలిసి గురువారం బాబుతో నేను-గుడ్ మార్నింగ్ పార్వతీ పురం కార్యక్రమాన్ని నిర్వహించారు .మున్సిపాలిటీలో 15వ వార్డు మైదానంవీధి, నాయుడువీధి లో డోర్ టు డోర్ ప్రోగ్రాంను చంద్రబాబుకు సంఘీభావాన్ని ప్రకటించి నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీపెద్దలు పట్టణ పార్టీ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, వార్డు ప్రెసిడెంట్ గొట్టపు రవి శంకర్, ఐటిడిపి కోఆర్డినేటర్ బార్నాల సీతారాం, కౌన్సిలర్ కోరాడ నారాయణరావు , కౌన్సిలర్ తాతపూడి వెంకటరమణ, కోల బాబు అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట్ నాయుడు, పోల సత్యనారాయణ చంద్ర తదితరుల పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నృత్య పోటీలకు మొయిద ఉన్నత పాఠశాల విద్యార్థులు



విశాలాంధ్ర-నెల్లిమర్ల: జిల్లా స్థాయి జానపద నృత్యం విభాగంలో నెల్లిమర్ల మండలం మొయిద ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వేణుగోపాల పురం జిల్లా ఉపాధ్యాయ శిక్షణా కేంద్రంలో గురువారం నిర్వహించిన పాపులేషన్ ఎడ్యుకేషన్ పోటీలలో భాగంగా జానపద నృత్యం విభాగంలో పాల్గొన్న మొయిద ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, తృతీయ స్థానాలు సాధించి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, సంగీతం ఉపాధ్యాయులు బోగాపురపు రాములప్పుడు, గణిత ఉపాధ్యాయులు బోగాపురపు శ్రీనివాసరావుని హెచ్ఎం భేతా లక్ష్మి అభినందించారు.

వైసీపీ పాలనలో మన్యంలో అభివృద్ధి పరుగులు

ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

విశాలాంధ్ర-కురుపాం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగు ఏళ్ళ పాలనలో గిరిజన నియోజకవర్గంలో నాలుగు ఏజెన్సీ మండలాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. గురువారం తూర్పు ముఠాలో సుడిగాలి పర్యటన చేపట్టారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన మరిపల్లి పంచాయతీ మరి పల్లి నుండి నాగర గూడ వరకు కోటి 60 లక్షల రూపాయలతో 2.3 కిలోమీటర్ల బీటీ రహదారి నిర్మాణం కొరకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.అనంతరం గుజ్జువాయి మిని రిజర్వాయర్ లో మత్స్యశాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని చేపపిల్లలు విడిచిపెట్టారు.

జెఎఎస్ ద్వారా ప్రజలవద్దకే వైద్యసేవలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు ఇళ్ల వద్దకు వైద్య సేవలు అందించటం జరుగుతుందని ఈ గొప్ప అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ శెట్టి పద్మావతి ,మండల కన్వీనర్ ఐ గౌరీశంకర్ ,జడ్పీటీసీ సుజాత ,సర్పంచ్ నాగేశ్వరరావు ,మాజీ ఎఎంసి చైర్మన్ ఎస్.వెంకటరావు ,వాణిజ్య విభాగం అద్యక్షుడు అంధవరపు కోటేశ్వరరావు ,మాజీ ఎంపీపీ ఇందిరా కుమారి ,వైస్ ఎంపీపీ అన్నాజీరావు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతంలో ఇన్నోవేషన్ ఇన్, బి.ఐ.ఎమ్ ఈటాబ్స్ కనస్ట్రక్షన్ సాఫ్ట్‌వేర్ పై సెమినార్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధి లో గల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం నిర్మాణ రంగం లో బి.ఐ.ఎమ్ మరియు ఇటాబ్స్ సాఫ్ట్వేర్‌ల పై "ఇన్నోవేషన్ ఇన్ కనస్ట్రక్షన్: ఏ సెషన్ ఆన్ బి.ఐ.యమ్ మరియు ఈటాబ్స్" పై సెమినార్ నిర్వహించారు.ఈ సెమినార్ కు విశాఖపట్టణం కు చెందిన మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, డిజైనర్ మరియు ట్రైనర్ శ్రీ సి హెచ్. కామేశ్వర రావు ముఖ్య అతిధి గా విచ్చేశారు. ఆయన నిర్మాణ రంగం లో బి.ఐ.యమ్ మరియు ఈటాబ్స్ వంటి సాఫ్ట్వేర్‌ల ప్రాముఖ్యత, సరికొత్త ఫీచర్లు మరియు మెరుగు దలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అలాగే మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ,సాఫ్ట్‌వేర్ ట్రైనీ, కె. అనిత నిర్మాణ వ్యవస్థల యొక్క అత్యంత సమర్థత మరియు సమగ్రతను నిర్ధారిస్తూ నిర్మాణ విశ్లేషణ మరియు రూపకల్పనలో ఈటాబ్స్ యొక్క పరిజ్ఞానాన్ని విశ్లేషించారు. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు ప్రసంగిస్తూ విద్యార్థులు ఇటువంటి నూతన నైపుణ్యాలను నేర్చుకుని వృద్ధిలోనికి రావాలని కోరారు.సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జి.రవి కిషోర్ ప్రసంగిస్తూ నిర్మాణ మరియు ఇంజనీరింగ్ ల్యాండ్‌స్కేప్‌ను మార్చే రెండు శక్తివంతమైన సాధనాల గురించి లోతైన అంతర్ దృష్టిని తెలుకోవడం యొక్క ఆవశ్యకత ను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామ మూర్తిబీ సివిల్ ఇంజినీరింగ్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నా మట్టి నా దేశం లో అందరూ భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: నా మట్టి నా దేశం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని నియోజకవర్గ సమన్వయకర్త సొండి.సంజీవి అన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తలపెట్టినటువంటి బృహత్తర కార్యక్రమం మేరీ మాటి -మేరా దేశ్ (నా మట్టి -నా దేశం)అనే కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస రావు సూచనల మేరకు గురువారం సీతానగరం మండలం,సీతానగరం పంచాయతీ బుడ్డిపేటలోనూ, లక్ష్మీపురం గ్రామాలలో మేరా మాటి మేరా దేశ్ ప్రోగ్రామ్ను నిర్వహించడం జరిగిందన్నారు.మట్టిని సేకరిస్తూ మోదీ తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో ప్రజలకు అందిన అందుతున్న ఇక సంక్షేమ పథకాలను వివరించడంజరిగిందనారు.ఈ కార్యక్రమంలో మన్యము జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బేత నాగభూషణ రావు, మన్యం జిల్లా ట్రెజరర్ రొంపల్లి ప్రభాకర్ రావు,బిజెపి కార్యకర్తలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వైస్ఎంపిపి ఎన్నింటికి స్వగ్రామంలోనే అవమానం

జెఎఎస్ కార్యక్రమానికి ఆహ్వానించని అధికారులు

విశాలాంధ్ర-జామి: మండల వైస్ఎంపిపి, అన్నంరాజు పేట ఎంపిటిసి షబ్బీరాలుకు తన స్వగ్రామంలోనే తీవ్ర అవమానం ఎదురయింది. రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె స్వగ్రామం అన్నంరాజుపేటలో నిర్వహించడం జరిగింది. అయితే ఈకార్యక్రమానికి వైస్ఎంపిపి ఎన్నింటి విజయలక్ష్మి నిగానీ, ఆమె భర్త సీనియర్ వైసీపీ నేత ఎన్నింటి శేషునునుగానీ అధికారులు ఆహ్వానించలేదు. మండలంలోని అన్ని గ్రామాలలో తమను ఎంతో గౌరవంగా ఆహ్వానించారని కానీ తన సొంతగ్రామంలో ఆహ్వానించకపోవడం స్థానికంగా ఉన్న అధికారుల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తోందని వైస్ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామం లో రాజకీయంగా మమ్మల్ని అవమాన పరిచేందుకు ఓవర్గం కుట్ర చేస్తోందని, వారికి పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది మద్దతుగా నిలుస్తున్నారని ఎన్నింటి శేషు ఆరోపించారు. ఈవిషయం తెలుసుకున్న ఎంపిడివో ఎం.సతీష్ వైస్ఎంపిపిని ఫోన్‌లో పలుకరించి నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. కానీ వైస్ఎంపిపి దంపతులు జెఎఎస్ కార్యక్రమానికి హాజరుకాలేదు.

ఇసుక లారీని సీజ్ చేసిన పోలీసులు

విశాలాంధ్ర-రేగిడి : రేగిడి ఆమదాలవలస మండలం బొడ్డ వలస కేంద్రంగా నాగావళి నది నుంచి లారీలతో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లుగా సమాచారం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాసరావు తన పోలీస్ సిబ్బందితో దాడులు జరిపి ఇసుక అక్రమ రమాను అడ్డుకట్ట వేశారు . ఈ దాడులలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని స్వాధీనం చేసుకుని సీజ్ చేసి పోలీస్ట స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతులు లేని ఇసుక ర్యాంపుల వద్ద ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవన్నారు. నాగావళి పరిసర ప్రాంత గ్రామాల్లో నిఘాఉంచామన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-బెలగాం: కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేయడంతో గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసుల వివరాలివి గరుగుబిల్లి మండలం సుంకి గ్రామానికి చెందిన పెనుగంటి రవికుమార్ వ్యవసాయం చేసుకొని వుంటున్నాడు. తన భార్య కుమారి, అత్తమామలు పెద్దింటి సింహాచలం, గౌరమ్మ, తోడల్లుడు, మరదలు బేత గణేష్, చందనలు రవికుమార్‌ను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచే యడంతో మనస్తాపం చెంది బుధవారం రాత్రి తోటపల్లి బ్రిడ్జి వద్దకు వెళ్ళి వ్యవసాయానికి వాడగా మిగిలిన గడ్డి మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయాన్ని ఫోన్ ద్వారా తన తండ్రికి తెలియ పరచగా వెంటనే రవికుమార్ తండ్రి జిల్లా ఆసుపత్రికి తీసుకొని రాగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు.

కవులవాడలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-భోగాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజారోగ్య రంగంలో కీలక పాత్ర పోషిస్తుందని నెల్లిమర్ల శాసన సభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కవులవాడ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, ఎంపీడీఓ అప్పలనాయుడు, తాసిల్దార్ బంగార్రాజు, వైసిపి నాయకులు కొండపు కొత్తయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మా సొంతింటి కల నెరవేరింది.....

క్రిష్ణపల్లి గృహ లబ్ధిదారు కొల్లి కళ్యాణి, ముగడ సుకన్యల మనోగతం

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : ఎన్నో ఏళ్లుగా మిగిలిన తమ సొంతింటి కల నేడు నెరవేరిందని గృహ లబ్ధిదారు కొల్లి కళ్యాణి, ముగడ సుకన్యలు తమ మనోగతాన్ని పంచుకున్నారు. 5లక్షల సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం పార్వతీపురం మండలం క్రిష్ణపల్లిలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహ లబ్ధిదారు కొల్లి కళ్యాణి మాట్లాడుతూ నేను గత 15 ఏళ్లుగా పార్వతీపురం మండలం క్రిష్ణపల్లి గ్రామంలో నివాసం ఉంటున్నాను. ఇన్నాళ్లుగా సొంతిల్లు లేక,ఇల్లు కట్టేందుకు డబ్బులు లేక చాలా ఆర్థికంగా ఇబ్బందులు పడ్డాం. గత ప్రభుత్వంలోఇంటి కోసం ఎన్నిసార్లు అర్జీ పెట్టుకున్నప్పటికీ ఉపయోగం లేకుండా పోయిందన్నారు. అయితే మా జగనన్న పాదయాత్రలో నేను ఉన్నాను నేను విన్నానంటూ చేసిన వాగ్దానాల్లో భాగంగా ప్రతి ఒక్కరికీ ఇల్లు లభించిందని తెలిపారు. ప్రతి ఒక్కరికి గృహాలిచ్చి, అక్కడ మౌలిక వసతులైన తాగునీరు, విద్యుత్, రహదారులు, కాలువలు కట్టించారని చెప్పారు. అంతే కాకుండా మా గ్రామంలో రైతుభరోసా, సచివాలయం కట్టించి చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగాలిచ్చి ఆదుకున్నారని తెలిపారు. చదువుతున్న పిల్లలకోసం అమ్మఒడి, విద్యాకానుక, విద్యా దీవెన, రైతుల కోసం రైతుభరోసా, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ వంటి పథకాలు అమలు చేశారన్నారు. పేదలందరికి ప్రభుత్వమే స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణాలను చేపట్టి కాలనీలుగా తీర్చిదిద్దడమే కాకుండా, ఆ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించి సొంతింటి కలను నెరవేర్చారు మన జగనన్న ప్రభుత్వం అని కొనియాడారు. ప్రభుత్వం అందించిన ఇంటితో తమ కల నెరవేరిందని ఆమె వివరించారు. ఇటువంటి ప్రభుత్వానికి కృతజ్ఞతలని, మరలా ఇదే ప్రభుత్వం రావాలని ఆకాంక్షిస్తున్నట్లు తన మనోగతాన్ని పంచుకున్నారు. మరో లబ్ధిదారు ముగడ సుకన్య మాట్లాడుతూ జగనన్న దయవలన నాకు ఇంటి స్థలం వచ్చింది. నేడు ఇల్లు వచ్చిందని కొనియాడారు. గతంలో ఏ ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోలేదని, నేను విన్నాను నేనున్నానంటూ మాకు అన్నలా అన్ని సదుపాయాలతో ఇల్లునిచ్చారు మా జగనన్న అని కితాబిచ్చారు. మళ్ళీ ఈ ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నట్లు ఆమె చెప్పారు.

నాటు సారా రహిత సమాజానికి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బందికి సహకరించండి

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జై భీమ్

విశాలాంధ్ర-బొబ్బిలి: నాటు సారా మత్తు పదార్థాలు రహిత సమాజానికి స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బందికి సహకరించాలని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జై భీమ్ పిలుపునిచ్చారు. నేటి యువతీ యువకులంతా ఉన్నత విద్య పైన ప్రత్యేక దృష్టి సారించి ఉద్యోగ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.గురువారం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్ ఆధ్వర్యంలో, 'రామభద్రపురం మండలం చందాపురం మరియు చదరాడ వలస గ్రామాలకు చెందిన గతం లో నాటుసారా తో పట్టుబడి కేసులు నమోదయిన పాత నేరస్థులందరికీ మరియు అనుమానితులకు నాటుసారా వ్యాపారం తో సంబంధం ఉన్న ఏడుగురిని రామభద్రపురం మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరచి బైండోవర్ కేసులు (సత్ప్రవర్తన కై బాండు)నమోదు చేశారు. సత్ప్రవర్తనను అతిక్రమించి నేరానికి పాల్పడితే కేసులు, జైలు శిక్షతో పాటు రెండు లక్షల వరకు అపరాధ రుసుము కట్టవలసిన ఉంటుందని, ఇక మీదట ఎవరూ నాటుసారాయి వ్యాపారం జోలికి వెళ్ళవద్దని వెళ్లి జైలు పాలు కావద్దని హితవు పలికారు. అనంతరం తహసీల్దార్ మరియు మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎన్. రాజారావు వద్ద పాత నేరస్థులను బైండ్ ఓవర్ చేశారు.

గిరిజనులకు విద్యలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర -సీతానగరం/ పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం: విద్యలో అవకాశాలు అందిపుచ్చుకోవాలని రాష్ట్ర గిరిజన తెగల (ఎస్టీ) కమీషన్ చైర్మన్ డా డివిజి శంకర రావు అన్నారు. జిల్లా పర్యటనకు గురు వారం విచ్చేసిన కమీషన్ చైర్మన్ సీతానగరం మండలంలోని జోగమ్మపేట ప్రతిభ పాఠశాలను సందర్శించారు. ప్రతిభా కళాశాల విద్యార్థులతో మాట్లాడారు. ఉన్నత విద్యను అందిపుచ్చుకోవాలని సూచించారు. వైద్యం, ఇంజినీరింగ్, శాస్త్ర సాంకేతిక రంగాలు, సోషల్ సైన్సెస్ తదితర రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్న రంగాలను ఎంపిక చేసుకొని వాటిలో నైపుణ్యాలు సాధించాలని అప్పుడు ప్రపంచం మీ సొంతం అవుతుందని ఆయన చెప్పారు. దేశానికి, నీ గ్రామానికి నువ్వు ఏదో ఒకటి చేయాలని అప్పుడే గొప్ప సంతృప్తి లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. చదువులపై దృష్టి సారిస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ఆరోగ్యం సహకరిస్తే దేనినైనా సాధించగలం అన్నారు. విద్యార్థులకు ఆహార పదార్థాల తయారీ విషయంలో ఎటువంటి అశ్రద్ధ ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. గుమ్మలక్ష్మీపురం ప్రాంతంలో వివిధ పాఠశాలను కమిషన్ చైర్మన్ సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలో లభ్యంగా ఉన్న సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, సమయానుసారం వైద్య పరీక్షలు చేయాలని ఆయన ఆదేశించారు. ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యార్థిగా పోటీ పరీక్షల సాధకునిగా మారాలని అందుకు ఉపాధ్యాయులు ఉత్తమ శిక్షణకు నడుం బిగించాలని ఆయన అన్నారు. విదేశీ విద్యను కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా తీర్చిదిద్దాలని ఆయన చెప్పారు.

గిరిజన సమస్యలు పరిష్కరించండి

గుమ్మలక్ష్మీపురం ప్రాంతంలో వివిధ పాఠశాలను కమిషన్ చైర్మన్ సందర్శించారు. గిరిజనులు, వివిధ సంఘాల నుండి అర్జీలను స్వీకరించారు. గిరిజనులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, సమస్యల పరిష్కరించాలని చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) వినతి పత్రం సమర్పించింది. గుమ్మలక్ష్మీపురం మండలంలో 350 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, తిత్తిరి పంచాయతీ పరిధిలో ఏనుగుల సంచారం, గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులను, తిండి గింజలను ధ్వంసం చేస్తూ, రాత్రిళ్ళు గిరిజన గూడెంలోకి వచ్చి దాడి చేయడంతో గిరిజనులు భయపడుతున్నారని, ఏనుగులు సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈసందర్భంగా కురుపాం శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీవాణి కమిషన్ చైర్మన్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి కె శ్రీనివాసరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ నిష్పక్షపాత దర్యాప్తు నిర్వహించాలి

ఎంపీటీసీ కొండలరావు డిమాండ్

విశాలాంధ్ర-పాచిపెంట: స్థానిక జగనన్న కాలనీ పై వచ్చిన ఆరోపణలపై నిష్పక్షపాత దర్యాప్తు నిర్వహించాలని ఎంపీటీసీ సభ్యులు దండి ఏడుకొండలరావు డిమాండ్ చేశారు గురువారం అయిన పాచిపెంటలో విలేకరులతో మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధి కోసం అహర్నిశలు తపించే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుగా వారి నీడ కోసం గూడు కల్పించేందుకు జగనన్న కాలనీ నిర్మాణం చేపట్టారు. అయితే జగనన్న కాలనీలో క్రయవిక్రయాలు జరిగాయని వచ్చిన ఆరోపణలపై ఆవేదన వ్యక్తం చేశారు .ఇక్కడ జగనన్న కాలనీ కి సంబంధించి అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరించడం తో నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జగనన్న కాలనీ లో విజిలెన్స్ దర్యాప్తు నిర్వహించి ఆరోపణలకు తెరదించి పేదలకు న్యాయం జరిగే విదంగా చూడాలని డిమాండ్ చేసారు. పాచిపెంట పంచాయితీ మండల కేంద్రమైన ఇక్కడ కూడా జగనన్న కాలనీ నిర్మాణం కొరకు సుమారు 5 ఎకరాల స్థలము కొనుగోలు చేసి ప్రతి లబ్ధిదారునికి 1.5 సెంట్లు స్థలాన్ని ఇంటికి కేటాయించి మంజూరు జరిగిందన్నారు. ప్రధానంగా చెప్పవలసిన విషయం ఏమిటంటే స్థానిక నాయకులు కొంతమంది స్వార్థానికి అర్హులకు మొండి చెయ్యి చూపి,అర్హతలు లేని సంపన్నులకు, ఇప్పటికే పక్కా ఇల్లు ఒకటి నుండి మరి కొన్ని ఇల్లు ఉన్నవారికి ఆర్థికపరమైన ప్రయోజనాలు లాలూచీకి కక్కుర్తి పడి పథకం లక్ష్యాలు తుంగలోకి తొక్కారు అన్న ఆరోపణలు మేరకు వాస్తవాలను నిగ్గు తేల్చాలని ఉద్దేశంతో నేను స్థానిక మండల ప్రాదేశిక సభ్యుడిగా వైఎస్సార్సీపీ కార్యకర్తగా నిష్పక్షపాతంగా దర్యాప్తు కోరుచున్నానన్నారు. ఏదైతే ప్రభుత్వ ఆశయాలు లక్ష్యాలకు భంగం వాటిల్లిందనే ఆరోపణలలో నిజా నిజాలు వెలుగు చూస్తాయని నేను విశ్వాసంతో ఉన్నానన్నారు. అందువల్ల ప్రభుత్వ అధికారులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి వాస్తవాలు తేటతెల్లను చేస్తారనికోరారు.అలాగే నిజమైన లబ్ధిదారులు కాకుండా బోగస్ లబ్ధిదారులు గృహాలు సొంతం చేసుకున్నారన్న అభియోగాలపై కూడా అధికారులు నెగ్గు తేల్చాలని డిమాండ్ చేస్తున్నాను. ప్రతి ఒక్క ఇంటి స్థలము, మంజూరైన ఇల్లు పూర్తి పారదర్శకంగా అర్హత కలిగిన వారికే కేటాయించాలని ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నానన్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా కాలనీ ఆవరణలో అక్రమ కట్టడాలు నివారించాలని, ఆరోపణలు కలిగి ఉన్న మేరకు నిజా నిజాలు నెగ్గుతెలిచి వాటిని తొలగించాలని కోరుచున్నాను డిమాండ్ చేశారు.మా ప్రియతమ నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయసాధనకు కృషి చేయాలని కోరారు.

హత్య కేసులో ఇద్దరు ముద్దాయిలకి యావజ్జీవ జైలుశిక్ష

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్:- హత్య కేసులో ఇద్దరు ముద్దాయిలకి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష తో పాటు 500 రూపాయలు రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదర్ రావు విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాచిపెంట పోలీసు స్టేషన్, పరిధిలో క్రైమ్ నంబర్ 06/2018, 02/2019, 34 కేసు నందు విచారణ ముగిసిన తర్వాత ఏ వన్ కొర్ర చిన్నారావు, తండ్రి రామయ్య ,33 సంవత్సరములు,మూకదొర కులం,కొత్తూరు గ్రామం ,పాచిపెంట మండలం ఏటు వంతల పోట్టయ్య అలియాస్ శ్రీను తండ్రి లేట్ భీమయ్య మూకదొర కులం,కొత్తూరు గ్రామం ,పాచిపెంట మండలం అనువార్లకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మరియు 500 రూపాయలు జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. 2018వ సంవత్సరంలో కొత్తూరు గ్రామం లో నివసించే కొర్ర చిన్నారావు, మూకదొర , వంతల పోట్టయ్య అనే ఇద్దరు వ్యక్తులు కొర్రా మూగయ్య కొత్తూరు గ్రామం ,పాచిపెంట మండలం అను అతనికి సిల్లంగి వుంది అనే నెపంతో అతనితో గొడవపడి అతనిని కర్రతో కొట్టడంవలన తీవ్ర రక్త స్రావమై మృతి చెందినాడని అతని భార్య కొర్రా గుర్రమ్మ పాచిపెంట పోలీసు స్టేషన్ కు పిర్యాదు చేయగా,కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి, నిందితులని అరెస్టు చేసి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసార న్నారు. విచారణ అనంతరం సదరు నిందుతులు హత్య చేసినట్లు రుజువు కావడంతో గౌరవ కోర్టు వారు పై సంచలన తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. పై కేసు నందు కన్విక్షన్ పడుట లో ప్రతిభ కనబరిచిన పీ.పీ బి.వెంకటనాయుడుని, ట్రయల్ పర్యవేక్షణ అధికారి ఎస్సి ఎస్టీ సెల్ డిఎస్పీ మురళీధర్ అప్పటి కేసు దర్యాప్తు అధికారి సిఐ జి. సంజీవ రావు సకాలంలో సాక్షులను కోర్టులో హాజరుపరిచి కేసులో పురోగతి చూపించిన కోర్ట్ కానిస్టేబుల్ రామ్మోహన్ రావును ఎస్పీ అభినందించారు.

నగరంలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల ప్రారంభోత్సవాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ నగరంలోని 45, 46 డివిజన్లో వివిధ అభివృద్ధి పనులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభోత్సవాలు చేశారు. గురువారం కే ఎల్ పురం లో జండా జంక్షన్ వద్ద 9 లక్షల రూపాయలతో నిర్మించిన రహదారిని, కణపాక లోని పైడిమాంబ కాలనీలో 11 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రహదారిని ఆయన ప్రారంభించి ప్రజా వినియోగంలోకి తీసుకొచ్చారు. ఆయనకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. శాలువలతో సత్కరించి పూలమాలలతో అభినందించారు. రహదారి ప్రారంభోత్సవాలను సందర్భంగా 45 వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లపూడి సంతోషీ కుమారి మాట్లాడుతూ తమ డివిజన్ అభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఎంతగానో కృషి చేశారన్నారు. ఎన్నో ఏళ్లుగా నీటి కష్టాలు ఎదుర్కొన్న తమ కాలనీవాసులకు దాహార్తిని తీర్చే విధంగా 3 కోట్ల రూపాయలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రహదారులు, కాలువలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నారన్నారు. శంకుస్థాపనలు చేయడమే కాకుండా అవి పూర్తి అయ్యే విధంగా చూసి ప్రారంభోత్సవాలు కూడా చేస్తున్నట్లు వివరించారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజల కోసమే వెచ్చిస్తూ ఆయన ప్రజల మనిషిగా పేరు సార్థకం చేసుకుంటున్నారని అభినందనలు తెలిపారు. వైసీపీ నాయకులు రమణమూర్తి మాట్లాడుతూ కేల్ పురం ప్రాంతాన్ని ఆదర్శ డివిజన్ గా తీర్చేందుకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపుతున్నారని అన్నారు. ఆయనకు ప్రజలు మద్దతుగా నిలవాలని, రానున్న ఎన్నికల్లో మరలా శాసనసభ్యులుగా గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, 46వ డివిజన్ కార్పొరేటర్ బొద్దూరు గోవిందమ్మ, జోనల్ ఇన్చార్జిలు తమ్ము, దూబే, తాళ్లపూడి పండు, బొద్దూరు లక్ష్మణరావు, పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

సాయిబృందం ఆద్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పెదభోగిలగ్రామంలోగురుస్వామిలు శంకర్, బుడితి శ్రీను తదితర భక్త బృందం గురువారం సన్నిధానం ఆవరణలో ఏరసాయిలను, అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బొబ్బిలి ,పార్వతీపురం నియోజకవర్గంల తెలుగుదేశం పార్టీ ఇంచార్జిలు బేబీ నాయన,బోనెల విజయ్ చంద్ర పోల సత్యనారాయణ (పిఎస్ఎన్), రౌతు వేణుగోపాల్, సాలాహరి, తెరేజమ్మ, గరికయ్య, గొట్టాపు, వెంకటనాయుడు, బార్నాల సీతారాం, కోరాడ నారాయణరావు,చంటి గరికయ్య, సబ్బాన శ్రీను,సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఎక్కువ మంది స్వామివారిని దర్శించుకొని పూజలు చేసి ప్రసాదాలను స్వీకరించారు.

ప్రతిఒక్కరూ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ప్రతిఒకరూ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమని రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి పిలుపునిచ్చారు. గురువారం సెంచూరియన్ విశ్వ విద్యాలయం లో 'ప్రపంచ దృష్టి దినోత్సవం' సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో చిన్న వయస్సులోనే దృష్టి లోపం ఏర్పడుతుందన్నారు. నేడు మొబైల్, ల్యాప్ టాప్, కంప్యూటర్ లతో ఎక్కువ పని చేయడం వల్ల కళ్ళు పొడి బారడం, దృష్టి లోపాలు కలుగుతున్నాయన్నారు. పచ్చి ఆకు కూరలు, పండ్లు, కూరగాయల రసాలను తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు మాట్లాడుతూ క్యారెట్లు, బీట్రూట్, యాంటీ ఆక్సిడెంట్లు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని వివరించారు. అనంతరం విభాగాదిపతి శ్రావణి, మహేష్ భగత్ తదితరులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎసి డీన్ ప్రొఫెసర్ రమణారావు, దినేష్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వసతిగహాలకు పళ్ళు కూరగాయలు సరఫరాకు టెండర్లు

విశాలాంధ్ర-సీతంపేట: గిరిజన గురుకులాలు, మినీ గురుకులాలు, కళాశాలలు, వసతిగృహాలకు కూరగాయలు, పండ్లు, చికెన్ సరఫరా చేయుటకు గురువారం ఐటిడిఏ మీటింగ్ హాల్లో టెండర్లు నిర్వహించారు.పీవో కల్పనా కుమారి ఆదేశాల మేరకు ఏపీవో ఆధ్వర్యంలో ఐటిడిఏ లో నిర్వహించిన టెండర్ల కార్యక్రమంలో ఏపీవో రోసిరెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన సరుకులు మాత్రమే సరఫరా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జీసీసీ డీఎం సంధ్యారాణి, డీడీ మంగవేణి, గురుకులం సెల్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో పనిచేస్తున్న డాక్టర్లకు ఇన్సెంటివ్ ఇప్పించండి

విశాలాంధ్ర-కురుపాం': గిరిజన ప్రాంతాల్లో మారుమూల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచే స్తున్న డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ క్రింద నియమించిన వైద్యులు కు ఏపివివిపి తో సమానంగా 30శాతం ఇన్సెంటివ్ ఇప్పించాలని ఏజెన్సీ వైద్యులు బృందం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్లో చేస్తున్న ట్రైబల్ సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ కి (మెడికల్ ఆఫీసర్స్) కి 30శాతం బేసిక్ పే ఇన్సెంటివ్ ఇస్తున్నారు. కానీ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్) పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (అత్యంత ఇంటీరియర్ కొండ లో) సివిల్ అసిస్టెంట్ సర్జన్ కి ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే సమస్య ను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ వైద్యులు కు కూడా ఇన్సెంటివ్ మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ప్రజ్ఞా ,డా అమరసింహ ,డా అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ తోనే జనం...

276వ రోజు గడప గడపలో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-వేపాడ: ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన సీఎం జగన్ తోనే జనం ఉన్నారని ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వీలుపర్తి గ్రామంలో ఆయన 276వ రోజు గడప గడప కార్యక్రమం గురువారం నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ గోకేడ రాజేశ్వరి సత్యంనాయుడు దంపతుల సారథ్యంలో ముందుగా గ్రామంలోని మహిళలు ఎమ్మెల్యే కడుబండిని సాదరంగా ఆహ్వానించి నుదుట తిలకం దిద్ది హారతులు పట్టారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జడ్పీటీసీ ఎన్ అప్పారావు,పంచాయతీరాజ్ జోనల్ ఇంచార్జి మెరపుల సత్యనారాయణ,పీఏసిఎస్ మాజీ అధ్యక్షులు గండి శ్రీరామ్మూర్తి, జేసీఎస్ బోజంకి శ్రీను, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు, మండల వైసీపీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు, వైసీపీ నాయకులు నౌడు శ్రీను, వేచలపు పైడంనాయుడు, రావాడ వెంకటరావు, పచ్చికూర అప్పలనాయుడు, గోకేడ లక్ష్మణరావు, బీని సన్యాసిరావు, బుర్ర శ్రీను, గొంప వేమనరాము, రుద్ర వెంకటరావు,వెలమశెట్టి చిన్నారావు (ఛత్రపతి)తదితరులు వెంటరాగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజల యోగ క్షేమాలను, అందుతున్న సంక్షేమ పథకాలను అడిగితెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం సీఎం జగన్ వలే దేశంలో ఏ రాష్ట్రంలోను అమలు జరగలేదన్నారు. ప్రజారంజక పాలన కొనసాగించేందుకు సీఎం జగన్ ను మరోసారి గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కడుబండి స్పష్టం చేసారు.

జర్నలిస్టుల పై దౌర్జన్యం... సిగ్గు సిగ్గు...

-ఏఎస్పీ ని కలిసిన జిల్లా జర్నలిస్టులు -చట్టాన్ని అమలు చేయాలి

విశాలాంధ్ర-విజయనగరం : జర్నలిస్టులపై దౌర్జన్యమా సిగ్గు సిగ్గు అంటూ జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీపై వచ్చిన కథనాలకు బెదిరింపులకు దిగిన రౌడీ తమ్ముళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు రాజ్యాంగం కల్పించిన ప్రకారం పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగించిన వారిపై చట్టాన్ని అమలు చేయాలని కోరారు గురువారం విజయనగరం జిల్లా జర్నలిస్టులు ఒక పత్రిక విలేకరిపై తెలుగు తమ్ముళ్లు ప్రవర్తించిన తీరును ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. జిల్లా అదనపు ఎస్పి ను కలిసి రానున్నది ఎన్నికల ఎన్నికల సమయం అని జర్నలిస్టులు ఎన్నో విశ్లేషణాత్మకమైన కథనాలను ప్రచురిస్తారని వారిపై రాజకీయ పార్టీలు ఇటువంటి చర్యలు చేపట్టడం దుర్మార్గమని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఇటువంటి సంస్కృతి లేదని తెలుగు తమ్ముళ్లు ఇటువంటి సంస్కృతి నీ జిల్లాకు తీసుకురావడానికి ఖండిస్తున్నామన్నారు ఇకపై రాజకీయ పార్టీలు ఇటువంటి చర్యలకు చేపడితే తగిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో జి కోటేశ్వరరావు, ఎంఎంఎల్ నాయుడు ,అవనాపు సత్యనారాయణ, రమేష్ నాయుడు ,వెంకట్ శివప్రసాద్ పంచాది అప్పారావు, బిజెఆర్ పాత్రో ,ఎం రవిచంద్ర శేఖర్, పరశురాం, హేమంత్,అరుణ్, ఎమ్మెస్ ఎన్ రాజు శర్మ కాంద్రేగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబు కు మద్దతు గా అంకవరంలో పూజలు

విశాలాంధ్ర-కురుపాం: జియ్యమ్మవలస మండలం, అంకవరం గ్రామ పంచాయితీలో రామ మందిరం వద్ద చంద్రబాబు నిర్దోషిగా బయట కిరావాలని 101 కొబ్బరికాయలు కొట్టి రాముల వారి ఆశీర్వాదం బాబు కి ఉండాలని ఆపార్టీ నాయకులు మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం ఇంటింటి ప్రచారం చేపట్టారు. మండల అధ్యక్షులు పల్ల రాంబాబు , అరుకు పార్లమెంట్ అధికార ప్రతినిధి దోంకాడ రామక్రిష్ణ, అరుకు పార్లమెంటు కొప్పలవెలమ సాధికార సమితి అధ్యక్షులు ముడడ్ల సత్యంనాయుడు,ఎస్టీ సెల్ అరుకు పార్లమెంటు అధికార ప్రతినిధి నందివాడ కృష్ణబాబు , ,కురుపాం నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు గురాన శ్రీరామ్మూర్తి నాయుడు , క్లస్టర్ 6 జోగి బుజింగరావు, మండల కో ఆర్డినేటర్ గుబ్బరు నరేశ్ ,ఎక్స్ సర్పంచ్ కరణం అప్పలనాయుడు , ఎంపీటీసి రాయిపిల్లి భారతి ,ఎక్స్ సర్పంచ్ పప్పల సత్యం నాయుడు ,సొంటేన శ్రీరామ్ నాయుడు, ముచ్చకర్ల నారాయణ రావు, పెద్దలు పాల్గొన్నారు.